ప్రెస్ రిలీజు -3 హైదరాబాదు, 24 జులై 2018.

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు పండుగను అత్యంత వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్థక, మత్స్య, సినిమాటోగ్రఫి శాఖమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం దేవస్థానం ఆవరణలో వివిధ శాఖల అధికారులతో బోనాల పండుగ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ నెల 29న దాదాపు 2 వేల మంది మహిళలు బోనాలను ఎత్తుకొని అమ్మవారికి సమర్పించేందుకు ఆడంభరంగా రానున్నట్లు తెలిపారు. మహంకాళి అమ్మవారికి సమర్పించేందుకు బంగారు బోనాన్ని, బంగారు ముక్కుపుడక, బంగారు బొట్టు, బంగారు ఖడ్గాన్ని సిద్దం చేసినట్లు తెలిపారు. ఈ బోనాలతో పాటు ప్రభుత్వం ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారు బోనాన్ని సమర్పించుటకు తనతోపాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి టి. పద్మారావు గౌడ్, పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత, మహిళలతో పాటు పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఉదయం 11.30 గంటలకు ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు రానున్నట్లు తెలిపారు.

బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి సమర్పించేందుకు దేవస్థానం ఆవరణలోనే పట్టు వస్త్రాలను చేనేత కార్మికులు నేస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. లక్షలాది మంది భక్తులు పాల్గొనే ఈ వేడుకలకు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 3 వేల మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రతి 200 మీటర్లకు 10 మంది పోలీసుల బృందం ఉంటుందని చెప్పారు. దేవాలయానికి నాలుగు వైపుల నిర్మించే క్యూ లైన్లకు సూచిక బోర్డులను ఉంచనున్నట్లు తెలిపారు. మహంకాళి పోలీసు స్టేషన్లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నాలుగు వైపుల ప్రసాదం కౌంటర్లు నెలకొల్పుతున్నట్లు తెలిపారు. బోనాలు వైభవాన్ని భక్తులందరు తిలకించే విధంగా ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నట్లుతెలిపారు. 8 ప్రాంతాలలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్యూలైన్లలో కూడా మంచినీటి వసతిని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆలయం చుట్టుప్రక్కల పరిశుభ్రంగా, అందంగా ఉండేందుకు 500 మంది సానిటేషన్ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. 3500 హాలోజన్ లైట్లు, 114 సిసి కెమెరాలు ఆలయ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి ద్వారా రూ. 51 లక్షలతో మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. బోనాల పండుగ విధులలో పాల్గొనే అధికారులకు, స్వచ్ఛంధ సంస్థల వారికి గుర్తింపు కార్డులను జారీ చేయాలని దేవస్థానం ఈఓ అన్నపూర్ణను ఆదేశించారు. అంతకు ముందు మహంకాళి పోలీస్‌స్టేషన్ నందు పోలీస్ అధికారులతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు ఏర్పాట్లను చర్చించారు.

ఈ కార్యక్రమంలో డిసిపి సుమతి, కార్పొరేటర్లు ఎ.అరుణ గౌడ్, ఆకుల రూపా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ------------------------------------------